జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శుక్రవారం 13, డిసెంబర్ 2024
పేజీలు - 5
భద్రాద్రి కొత్తగూడెం

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, డిసెంబర్ 12 )ప్రజాజ్యోతి) :** భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహెూమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇండ్లను

# మొబైల్ యాప్ సర్వే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వే ను నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ మరియు నూతన డైట్ మెనూ పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన లతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తు నమోదు చేపట్టాలని, నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.




4లో



## 108 అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం

**పర్వతగిరి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని ఆకేరు వాగుపై ఇసుక మాఫియా రాజ్యమేలుతున్నది. మూడు పువ్వులు ఆరు కాయలుగా ఇసుక మాఫియా పుష్ప సినిమా లెవల్లో రెచ్చిపోతుంది... అడ్డుకున్న వార్త రాసిన అంతు చూస్తాం అనే విధంగా ఆకేరు వాగు నుండి జెసిబిల సహాయంతో టన్నుల కొద్దీ ఇసుక బయటికి తీసి, ట్రాక్టర్ల ద్వారా సంగెం, వరంగల్, నెక్కొండ, చెన్నారావుపేట, నర్సంపేట తదితర చుట్టు పక్క మండలాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఈ తతంగం ఇంతగా జరుగుతున్న.. అధికారులు ఏమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు. నిద్రావ్యవస్థలో మునిగడమే కాకుండా ఇసుక మాఫియా కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే... వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీ.ఎం.తండా, రోళ్ళకల్, నారాయణపురం పరిధిలో గల ఆకేరు వాగు నుండి నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్ల ద్వారా.. లైసెన్సులు లేని డ్రైవర్లు (మైనర్)లతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా రవాణా, రెవెన్యూ, పోలీస్, మైనింగ్, విద్యుత్ శాఖా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

### స్థానికంగా ఉండరు

# సమయానికి రారు

### మండల వ్యాప్తంగా టీచర్లది ఇదే తంతు

**జూలూరుపాడు, డిసెంబర్, 12: (ప్రజా జ్యోతి )** జూలూరుపాడు మండలంలోని మొద్దులగూడెంలోని ప్రాథమిక పాఠశాల, ఉపాధ్యాయులు విధుల వలసత్వ నిర్వహిస్తున్నారు సమయానికి పాఠశాలకు రాకపోవడంతో పిల్లలు ఆరుబయటనే ఆడుకోవాల్సి వస్తోంది. చిన్నపిల్లలకు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.




5లో

# గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

**అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

**భద్రాద్రి కొత్తగూడెం(కలెక్టరేట్) డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి):** గ్రూప్ 2 పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు,గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ,బయోమెట్రిక్ విధానం పై చీఫ్ సూపరిటెండెంట్లు,ఐడెంటిఫికేషన్ అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్ లు, డిపార్టెంటల్ అధికారులు,లోకల్, జాయింట్ రూట్ అధికారులు మరియు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ఈనెల 15 మరియు 16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు,జిల్లాలో మొత్తం 38 పరీక్షా కేంద్రాల్లో 13465 మంది అభ్యర్థులు గ్రూప్ టు పరీక్షకు హాజరుకానున్నారు అని తెలిపారు,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల 100% బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు,పరీక్ష హాల్లో ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్లు అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు,ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు.అభ్యర్థుల హాల్ టికెట్,గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడి కార్డును తప్పనిసరిగా సరి చూడాలన్నారు.ఉద్దేశించిన రూట్ లో మాత్రమే ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ పత్రాలు తీసుకువెళ్లాలని, పోలీస్




బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్లులు,రూట్ అధికారులు, అబ్జర్వర్లు,ఐడెంటిఫికేషన్ అధికారులు,సంబంధిత శాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9392919706 మరియు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటుచేసిన 040-23542185,040-23542187 టోల్ ఫ్రీ నెంబర్లకు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంప్రదించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలనికోరారు,ఈ అవగాహన సదస్సు లో గ్రూప్ 2 పరీక్షల కన్వీనర్ హరికృష్ణ మరియు డీఎస్పీ ఏఆర్ సత్యనారాయణ (గ్రూప్ 2 పరీక్షల పోలీస్ నోడల్ అధికారి )మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని



**పాల్వంచ,డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో(ఎఫ్ఏసి) బొగ్గ నారాయణ సూచించారు,ఈరోజు సూరారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు,అనంతరం అందరం ఓటు హక్కు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా,కులమతాలకు అతీతంగా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు,ఈ కార్యక్రమంలో ఏపీవో పోరండ్ల రంగా,ఏపిఎం రాంబాబు,సిసి రవి,ఎఫ్ ఏ చంటి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభ జయప్రదం చేయండి

**టి యు సి ఐ జిల్లా నాయకులు పాయం వెంకన్న, సుందర్ కోరారు**

**టేకులపల్లి, డిసెంబర్12, ప్రజాజ్యోతి :** మండలంలోని సేవాలాల్ గుడి ఆవరణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న పిలుపునిచ్చారు.టేకులపల్లి మండలంలోని టిప్పర్ అసోసియేషన్ ఆఫీసులో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగంలో 15 లక్షల మంది ఆటో మోటారు కార్మికులు. సంక్షేమ బోర్డును ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మాయ మాటలు చెబుతూ దాటేస్తున్నారు తప్ప సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయలేదని వారు ఆవేదన చెందారు. రేవంత్ రెడ్డి ఎన్నికలలో చేసిన వాగ్దానాలను ఇప్పటివరకు అమలు చేయకుండా సంవత్సరం పూర్తి చేసుకొని ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకోవడం దుర్మార్గమని వారు మండిపడ్డారు. ఆటో నిర్వహణ కోసం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు అమలు చేయకపోవడం




సరికాదని వారు అన్నారు ఇప్పటికైనా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చి ఆటో అండ్ మోటార్ వర్కర్స్ లను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

**పాల్వంచ,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్ల గడువు డిసెంబర్ 16 వ తేదీ వరకు పొడిగించబడినట్లు స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ ఐ కోఆర్డినేటర్ జి.భాస్కర్ రావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలియ చేసినారు, చదువుపై ఆసక్తి ఉండి మధ్యలో మానేసిన వారు,ప్రమోషన్స్ పొందగోరే వారు,గృహిణి లు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు,అడ్మిషన్స్ పొందిన లెర్నర్స్ కు ఏప్రిల్ లేదా మే నెలలో పరీక్షలు నిర్వహించబడతాయని, ఆదివారము మరియు ఇతర సెలవు దినములలో తరగతులు నిర్వహించబడతాయని పేర్కొన్నారు,కేవలం ఐదు సబ్జెక్ట్స్ తో పదవ తరగతి లేదా ఇంటర్ ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని తెలియజేసినారు. మరిన్ని వివరాలకు జి. భాస్కరరావు(ఏ ఐ కోఆర్డినేటర్) 9866806532 నెంబర్ ను సంప్రదించాలని కోరినారు.



# విద్యార్థి దశ నుండే వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి



**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**టేకులపల్లి, డిసెంబర్12,ప్రజాజ్యోతి :** విద్యార్థి దశ నుండే వ్యవసాయం పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఏకలవ్య విద్యార్థులకు సూచించారు . ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఏకలవ్య స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మట్టి నమూనాలను తీసే విధానం, మట్టి పై పరీక్ష పరీక్ష ఫలితాల అవశ్యకత గురించి పాఠశాల విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులు స్వయంగా గ్రామాలలో ఉన్న 50 మంది రైతులు వ్యవసాయం చేసే ప్రదేశంలో 50 మట్టి నమూనాలు సేకరించి వారి పాఠశాలలో ఉన్న ల్యాబ్ నందు స్వయంగా పరీక్ష చేసి వాటి ఫలితాలను రైతులకు వివరించే ప్రయోగం ఏకలవ్య పాఠశాల విద్యార్థులచే నిర్వహించబడుతుంది. దానిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులను మట్టి పరీక్ష కేంద్రముకు తీసుకువెళ్లి ఎనాలసిస్ చేసే విధంగా చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అనంతరం ఆయన ఆశ్రమ పాఠశాలల యందు వ్యవసాయం కు సంబంధిత కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ లాల్చంద్, ఎమ్మార్వో నాగ భవాని, ఎంపీడీవో గడదాసు రవీందర్ రావు, ఎంపీఓ గణేష్ గాంధీ, మండల వ్యవసాయ శాఖ అధికారులు శ్రావణి, రమేష్,రైతులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపన్యాస పోటీలు

**పాల్వంచ,డిసెంబర్12(ప్రజా జ్యోతి):** శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతిని పురస్కరించుకొని డిగ్రీ విద్యార్థుల కోసం రామానుజన్ జీవిత చరిత్ర మరియు ఆయన గణిత శాస్త్ర రచనలపై ఉపన్యాస పోటీలు,వ్యాస రూప పోటీలు డిసెంబర్ 20న నిర్వహించబడుతున్నాయి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పాల్వంచ గణిత విభాగం వారు ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో గణిత శాస్త్రం పై ఆసక్తిని పెంపొందించేందుకు మరియు రామానుజన్ అంతర్జాతీయ గణిత సమాజానికి చేసిన కృషిని తెలియజేయడం లో భాగంగా నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీల ద్వారా రామానుజన్ జీవిత విశేషాలు మరియు గణిత కృషి పట్ల విద్యార్థులలో అవగాహన పెంచడమే ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ పి పద్మ తెలిపారు,ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత విభాగం ఇన్చార్జ్ అధిపతి శ్రీ పొట్లపువ్వు శ్రీనివాసరావు 8639287728 కు సంప్రదించగలరు.



# నానమ్మ అంత్యక్రియలకు రూ.6లక్షల అప్పు చేశా

## డబ్బులు అడిగితే చంపుతామని బాబాయిల బెదిరింపు

## విలేకరులతో బోడ సూర్య, శాలిని దంపతుల ఆవేదన

**టేకులపల్లి, డిసెంబర్ 12,ప్రజాజ్యోతి :** అప్పు చేసి నానమ్మ అంత్యక్రియలు చేశా... అప్పు ఇచ్చిన వారు తిరిగి ఇవ్వాలని గొడవ పెడుతున్నారని, బాబాయిలను అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారంటూ.. బోడ సూర్య, శాలినీ దంపతులు విలేకరుల ఎదుట గోడువెళ్లబోసుకున్నారు. టేకులపల్లి గ్రామపంచాయతీలోని బోడ బజార్కు చెందిన బోడ లక్ష్మా, మరోని దంపతులు. వీరికి ఐదుగురు కుమారులు ఉన్నారు. మరోని చిన్న కుమారుడైన బోడ పూనియ వద్ద ఉంది. రెండు సంవత్సరాల క్రితం బోడ మరోని మృతి చెందగా అంత్యక్రియలు చేసేందుకు డబ్బు అవసరం అయింది. పెద్దకుమారుడి కుమారుడు బోడ సూర్య, శాలినీ దంపతులు తెలిసిన వారి వద్ద రూ.6లక్షలు అప్పు చేసి కర్మకాండలు నిర్వహించారు. ఈ డబ్బులను కొద్ది రోజుల తర్వాత మిగితా నలుగురు ఇస్తామని ఒప్పుకున్నారు. అప్పు ఇచ్చిన వారు ఇంటిమీదికొచ్చి గొడవపెడుతుండటంతో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టగా ఇస్తామని బాబాయిలు ఒప్పుకున్నారు. డబ్బులు ఇవ్వాలని కోరగా అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోయాడు. అప్పు ఇచ్చిన వారి వేధింపులు తట్టుకోవడం లేదని, తన కుటుంబానికి ఆత్మహత్య చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదని, నా కుటుంబానికి ఏమైనా జరిగితే.. బోడ పూనియా, బోడ గంగ, బోడ వాలియా, బోడ లక్ష్మి, బోడ చిన్న, బోడ శాంతి పూర్తి బాధ్యత వహించాలని కన్నీటి పర్యంతం అయ్యారు. వీరిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# సమగ్రశిక్ష ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**టేకులపల్లి,డిసెంబర్ 12, ప్రజాజ్యోతి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ సమీపం లోని ధర్నా చౌక్ లో 3వ రోజు ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు తెలంగాణా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హాథిరామ్ నాయక్ బృందం పూర్తి మద్దతు తెలియజేస్తూ గత పది పదిహేను సంవత్సరాల నుండి చాలి చాలని జీతం తో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేస్తున్న సమగ్ర ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం సుప్రీమ్ కోర్ట్ జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలి అని తెలియజేశారు వారు ఉన్న ఉద్యోగం వదులుకోలేక వేరే ఉద్యోగాలకు ప్రిపేర్ అవ్వ లేక వయసు పోయి వారి భవిషత్తు అగమ్య గోచరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం వారు చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించి వారికి న్యాయం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అద్యక్షులు భూక్యా మోహన్ ,ప్రధాన కార్యదర్శి భట్టు చందు ,అర్జున్, భాస్కర్ రావు, భాస్కర్, శైలజ ,పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల సర్వే:



**టేకులపల్లి,డిసెంబర్12, ప్రజాజ్యోతి :** నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇంటింటి సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ రవీంద్ర రావు,తాసీల్దార్ నాగభవానిలు .గురువారం పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు యాప్ ద్వారా మండలంలో గోలియాతండా, మూడ్ తండా గ్రామాల్లో జరుగు సర్వేను పరిశీంచిన ఎంపీడీవో, తాసీల్దార్లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివరాలు సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శులు దీప్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లో లెవల్ వంతెన, రోడు లేక ఇబ్బందులు

### వంతెన ప్రదేశం , రోడ్డును సందర్శించిన

### జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్

**టేకులపల్లి, డిసెంబర్ 12,ప్రజాజ్యోతి :**



టేకులపల్లి మండలం కోత్తతండ (పి) పంచాయతీ మాలపల్లి,దుబ్బ తండ లో లెవెన్ వంతెన, రోడ్డు సదుపాయం లేక గ్రామస్తులు ఇబ్బందికి గురవుతున్నారు.అ విషయం తెలుసుకొని గ్రామాన్ని సందర్శించిన జిల్లా నాయకులు కోరం సురేందర్ గ్రామంలో సమస్యలను వారి దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరగా దుబ్బ తండ నుండి మాలపల్లి లో లెవెల్ నిర్మిస్తే తమకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది అని గ్రామస్తులు కోరడంతో రోడ్ మార్గాన్ని సందర్శించి ఎమ్మెల్యే తో చర్చించి అతి త్వరలోనే మంజూరు చేయిస్తామని గ్రామస్తులు వారు హామీ ఇవ్వడం జరిగింది.వారి స్పందనకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవనాయక్ , ఏఈ నవీన్ ,మండల నాయకులు ఈది గణేష్, మచ్చసుధాకర్, సర్దార్,సుదీప్ ,హనుమంతు, గోవర్దన్,రమేష్,గ్రామస్తులు ,గురుస్వామి,కుమారి, శామ్యూలు,గొల్లరాజేష్,మహేష్, జానకిరామ్,అంతోటిమధు, భద్రయ్య,కొమరయ్య,కనకరాజు,చందరావు,ముచ్చ గురవయ్య, ప్రకాష్,సీతారాములు,అన్వేష్,ఆకాశ్,ఉదయ్,ప్రశాంత్,అంతోటి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహా పడిపూజ

### 18వ పడి గుండా నరసింహారావు గురు స్వామికి కొబ్బరి చెట్టు వితరణ



**టేకులపల్లి,డిసెంబర్ 12,ప్రజాజ్యోతి :** స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. మణికంఠ మందారం.. గురుస్వాములు బంగారం అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ బస్టాండ్ సెంటర్లో గుండా నరసింహారావు 18వ పడి గురుస్వామి స్వగృహము నందు అత్యంత వైభవంగా మహా పడిపూజ పూజామహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 19వ పడి ధరావత్ తావూరియా గురుస్వామి కొబ్బరి చెట్టును 18 వ పడి గుండా నరసింహారావు గురుస్వామికి వితరణ చేశారు. అనంతరం మండలంలోని గురుస్వాములకు శాలువా తో సన్మానించారు.

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సేవలకు గుర్తింపే జాతీయ స్థాయి అవార్డు-కొత్వాల

**పాల్వంచ,డిసెంబర్12(ప్రజా జ్యోతి):**




పాల్వంచలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది రోగులకు సకాలంలో సేవలు అందిస్తున్నారని, వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం జాతీయ స్థాయిలో న్యాస్ సర్టిఫికెట్ తో ప్రశంసించిందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు లబించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,కొత్వాల నాయకత్వంలోలివైద్యులను ఘనంగా సన్మానించారు,గురువారం కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రికి వెళ్ళి ఆసుపత్రి (ఆర్ఎంఓ)డాక్టర్ సోమరాజు దొర, సూపరింటెండెంట్ మెడికల్ ఆఫీసర్ రాంప్రసాద్ లతో పాటు పలువురు డాక్టర్లను సన్మానించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వైద్యులు దేవుళ్లతో సమానమని,రోగుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత డాక్టర్లదేనన్నారు,వైద్య సేవలు పట్టణ ప్రాంతాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని కొత్వాల కోరారు,ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్,కాంగ్రెస్ నాయకులు ఎట్క.వెంకటేశ్వర్లు,కాపర్తి వెంకటాచారి,గంధం నర్సింహారావు, మస్నా శ్రీనివాస్,ఉండేటి శాంతివర్ధన్,ప్రసాద్,మల్లేష్,దేవా, రాము,తదితరులు పాల్గొన్నారు.

## పాపకొల్లుశివాలయం హుండీ లో డబ్బులు లెక్కింపు

### 21 నెలలకు 61406/ రూపాయలు ఆదాయం.

**జూలూరుపాడు,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**



జూలూరుపాడు మండల పరిధిలోని పాపకోల్లు గ్రామం నందు గల శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం దేవాదాయ ధర్మదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ ఇన్స్పెక్టర్ పి. బెల్ సింగ్ మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో హుండీ లోని డబ్బులను లెక్కింపు కా నిర్వహించడం జరిగింది.. 20 నెలలకు గాను 61,406/- రూపాయలు ఆదాయం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి, నరసింహ చారి, శ్రీధర్, వెంకటనారాయణ, దేవరపల్లి శ్రీనివాసరావు, రావుట్ల నరేష్ చారి మరియు తదితరులు.

## అక్రమ బెల్ట్ షాప్ లపై హైకోర్టు లో పిటిషన్

**దమ్మపేట,డిసెంబర్ 12(ప్రజాజ్యోతి)**

బీదమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో బ్లాక్ లో మద్యం అమ్ముతున్న బెల్ట్ షాప్ ల పై మండల కేంద్ర నివాసితులైన లాయర్ గోళ్ళ భవాని కృష్ణ హైకోర్టు లో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్టు తెలియజేశారు. ఈ క్రమంలో భవాని కృష్ణ మాట్లాడుతూ ఎంతమంది ప్రత్యక్ష పోరాటాలు చేసిన బెల్ట్ షాపులనీ అరికట్టలేక పోయామని,అధిక ధరలకు మద్యం అమ్మడంతో పాటు,వయస్సు,సమయ తారతమ్యాలు లేకుండా గొలుసుకట్టు దుకాణాలలో మద్యం అమ్మి ప్రజల జేబులకు చిల్లులు పెడుతూ,వారి కుటుంబాలతో చెలగాటం ఆడుతున్నారని భవాని కృష్ణ అన్నారు.ఈ బెల్ట్ షాప్ ల వెనుక ఎవరు ఉన్న ఉపేక్షించేది లేదని, దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోని బెల్ట్ షాప్లను మూసివేసే విధంగా చర్యలు తీసుకోక పోతే సుప్రీంకోర్టు కైనా వెళతామని లాయర్ గోళ్ళ భవాని కృష్ణ హెచ్చరించారు.



# పాల్వంచలో అయ్యప్పస్వామి పడిపూజల్లో పాల్గొన్న - కొత్వాల

**పాల్వంచ,డిసెంబర్12(ప్రజా జ్యోతి):**

గురువారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని బొల్లోరిగూడెంలోని సముద్రాల రాంబాబు,సముద్రాల వంశీ, సముద్రాల సత్యనారాయణ ల స్వగృహంలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు,ఈ కార్యక్రమంలో పూజారి జితేందర్ స్వామి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సముద్రాల వెంకటేశ్వర్లు,రేగళ్ళ శ్రీను, బుడగం విజయ్,పారిపత్తి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు,పాత పాల్వంచ గడియకట్ట లో మేస్త్రి గోసం నర్సింహా,కృష్ణవేణి దంపతుల స్వగృహంలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవంలో కొత్వాల తోపాటు సతీమణి విమలాదేవి దంపతులు
పాల్గొని పూజలు చేశారు.



# నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ సర్వే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వే ను నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ మరియు నూతన డైట్ మెనూ పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన లతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తు నమోదు చేపట్టాలని, నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు ఒకచోట నివసిస్తూ ఉండి వారికి వేరొక ప్రదేశంలో స్థలం ఉన్నచో అటువంటి దరఖాస్తులను తీసుకొని వివరణలో తగిన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తును యాప్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మండల మరియు గ్రామస్థాయిలో ఎన్ని దరఖాస్తులు ఉన్నవి నివేదికలు తయారు చేసుకొని ఎక్కువ దరఖాస్తులు ఉన్నచోట సర్వేకు అదనపు సిబ్బందిని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం మరియు కొత్తగూడెం ఆర్డీవోలు ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణం కోసం స్థలం గుర్తించి త్వరితగతిన మోడల్ హౌస్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 15,16 తేదీలలో గ్రూప్ టు పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (13465) మంది అభ్యర్థులు (38) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (38), డిపార్ట్మెంటల్ అధికారులు (38), అబ్జర్వర్ లు (40), ఫ్లయింగ్ స్క్వాడ్ లు (12), బయోమెట్రిక్ అధికారులు (43), ఐడెంటిఫికేషన్ అధికారులు (134), ఆరు రూట్లలో ఆరుగురు లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పిల్లలు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు పంచాయతీ అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు అన్ని రకాల పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. 40% డైట్ చార్జీలు పెంచినందున పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందని దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు విద్యార్థులకు స్పెషల్ ఆహారం అందించాలని, ప్రతి విద్యా సంస్థలు మెన్యు కు సంబంధించి వివరాల ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు.




# విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టం పట్ల అవగాహన కల్పించాలి

**- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న అన్ని కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మాన్పించాలన్నారు. కళాశాలలో మరియు నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాలలో డ్రగ్స్, గంజాయి వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు మరియు వినియోగం నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఒత్తిడికి గురయ్యే విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు భయాన్ని పోగొట్టేందుకు మరియు ఇతర మానసిక ఒత్తిడిలకు గురి అయ్యే విద్యార్థులకు ప్రత్యేకంగా14416 టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టెలి మానస్ కు కాల్ చేస్తే నిపుణులైన మానసిక వైద్యులు ఉచిత కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏ ఆర్ డి.ఎస్.పి సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి మరియు స్ట్రెస్ మేనేజ్మెంట్ అధికారి ఆదిశేషు, అన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

**బూర్గంపహాడ్,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సోంపల్లి గ్రామంలో నూతన పంచాయతీ భవనం నిర్మించేందుకు గురువారం తహశీల్దార్ ముజాహిద్,ఎంపీడీవో జమలారెడ్డి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి పథకంలో 20 లక్షల నిధులు మంజూరు అయినాయి అని వారు తెలిపారు. గ్రామంలో దగ్గరలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో భవన నిర్మాణం చేపట్టకుండా నిలిచిపోయిందని తెలిపారు. 2018 సంవత్సరంలో సోంపల్లి పాఠశాలకు దగ్గరలో ఉన్న స్థలాన్ని గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు విరాళాల ద్వారా సేకరించిన నగదుతో 23 కుంటల భూమిని కొనుగోలు గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని వారు తెలిపారు. ఈ భూమిలో కొంత స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి ఇవ్వడానికి గ్రామస్తులు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ స్థలానికి రోడ్డు మార్గం లేకపోవడంతో నడిపింటి వెంకటేశ్వర్లు, గోనె జయమ్మను సంప్రదించి ఇరువురు వారి సొంత స్థలాల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడంతో వారిని అభినందించారు. అనంతరం త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలలో భాగంగా సోంపల్లి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు.



అదేవిధంగా గతంలో నిర్వహించిన ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న ఇండ్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ,బోరెం సంపత్ కుమార్, పండగ రాములు, ధనుగూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు వితరణ

**బూర్గంపహాడ్,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న సారపాక గ్రామపంచాయతీ శ్రీరామపురం, భాస్కర్ నగర్, తాళ్లగోమ్మూరు అంగన్వాడి కేంద్రాలకు కొల్లి ఫౌండేషన్ వారి సహకారంతో గురువారం 30 కుర్చీలను సిడిపిఓ రేవతి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, సెక్టార్ సూపర్వైజర్ సక్కుబాయి,అంగన్వాడి టీచర్లు సులోచన, భారతి, కృష్ణవేణి, ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఆన్లైన్ చేసుకోగలరు

**- ఐటీడీఏ పీవో రాహుల్**



**భద్రాచలం, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని 2024-25 విద్యాసంవత్సరానికి అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 5 నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 550 %ష్ఘ్.వశ్రీఖఅ-ఫ్తుఖువజూుం.ఎన్తన్ర.స్రశీజ.ఆఅ% వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం తెలిపారు. న్యూ స్కీం డేస్-స్కాలర్స్ ద్వారా 5 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న బాలురకు రూ.1000, బాలికలకు రూ.1500 ఏడాదికి మంజూరవుతాయని, రాజీవ్ విద్యాదీవెన స్కీం ద్వారా 9, 10 తరగతులు చదువుతున్న డేస్ స్కాలర్సు రూ.2250, హాస్టల్ లో ఉండే వారికి రూ.4500 ఏడాదికి మంజూరవుతాయని తెలిపారు. విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువపత్రాలు, బ్యాంకు పాస్ పుస్తకాలతో వెబ్సైట్ ద్వారా ఈ స్కీంలో 31వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

# మూతపడ్డ విద్యా వనరుల కార్యాలయం

## ఉద్యోగులు ఆందోళన బాట

**జూలూరుపాడు,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి )**

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ఈ నేపథ్యంలో మండల విద్యా వనరుల కేంద్రం మూతపడింది. రోజువారి కార్యక్రమాలు నిలిచిపోయాయి. మండల నుంచి విద్యార్థుల వివరాలు టీచర్ల హాజరు వివరాలు జిల్లాకు నిలిచిపోయాయి. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బోధన నిలిచిపోయింది. సమ్మెలో కేజీబీవీ టీచింగ్ నాన్ టీచింగ్, సిఆర్పిలు, సీసీఓ, ఎమ్మెస్ కోఆర్డినేటర్, పి టి ఐ, ఐఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# ధరలకు అనుగుణంగామెనూ చార్జీలు పెంచాలి

**ఏఐటీయూసీ కార్యదర్శి చాంద్ పాషా .**



**జూలూరుపాడు,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి ):** పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తూ చార్జీలు పెంచమంటే వంట నిర్వహణ ను ప్రభుత్వం ప్రవేట్ వాళ్లకు అప్పచెప్తాం అని బెదిరించటం సరైన పద్ధతి కాదు అన్ని ఏఐటీయూసీ మండల కార్యదర్శి %ంౌ% చాంద్ పాషా, విమర్శించారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ గ్రాడ్యుటి గుర్తింపు కార్డులు యూనిఫామ్ అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం అందించాలని కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఐవంట షెడ్లు, నిర్మించి గ్యాస్ ప్రభుత్వం సరఫరా చేయాలని పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మెనూ డిస్ప్లే బోర్డులో ఖచ్చితంగా ఉండాలి

**రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి శరత్**



**భద్రాచలం, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి ):** గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ, గురుకుల, ఈఎంఆర్ఎస్ పాఠశాలలతో పాటు వసతిగృహాల్లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డైట్ చార్జెస్, కాస్మోటిక్ నూతన మెనూ డిస్ప్లే బోర్డులో ఖచ్చితంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి శరత్ అన్నారు. గురువారం హైదరాబాద్ కమీషనర్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ సర్వేశిరెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా ఈ కాన్ఫరెన్స్ లో ఐటీడీఏ పీవో రాహుల్, డీడీ మణెమ్మ, ఆర్సీవో నాగార్జున పాల్గొన్నారు. 14న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, డీటీడీవోలతో ప్రతి ఇనిస్టిట్యూట్ ఒరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహణకు తీసుకోవాల్సిన కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాకు గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇనిస్టిట్యూట్లలో మెనూ, కాస్మోటిక్ చార్జెస్ సంబంధించి జాబితా పర్మినెంట్ గా గోడలపై, ప్రత్యేకంగా బోర్డులపై రాయించాలన్నారు. అదేరోజు పిల్లల తల్లిదండ్రులను పిలిపించి వంటగది స్టోర్ రూమ్ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఇనిస్టిట్యూషన్లలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లితండ్రులు వచ్చిన అతిథులకు ఘనస్వాగతం పలకాలన్నారు. ప్రత్యేకంగా టెంట్లు వేయించి పిల్లల తల్లిదండ్రులసమక్షంలో ఇనిస్టిట్యూషన్లలో అమలుచేసే ప్రత్యేకమెనూను వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. 14న జరిగే ఒరియెంటేషన్ ప్రోగ్రాం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత ఇనిస్టిట్యూషన్ల అధికారులపై కఠినచర్యలు ఉంటాయన్నారు. ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ తమ సూచనలను తప్పనిసరిగా అమలుచేస్తామని, మెనూ, డైట్, కాస్మోటిక్ చార్జీలకు సంబంధించి బోర్డులు రాయించి అందరికీ తెలిసేలా ప్రదర్శిస్తామని, తల్లిదండ్రులు వచ్చేలా చూస్తామని, షామియానా టెంట్లు వేయించి ప్రత్యేక మెనూ ప్రకారం భోజనాలు చేయించి వచ్చిన ఫుడ్ కమిటీ స్పెషల్ అధికారులతో, పిల్లల తల్లిదండ్రులను అందరూ పాల్గొనేలా చేసి సహఫంక్తి భోజనాలు చేసేలా ప్లాన్ చేస్తామని వివరించారు.

# స్థానికంగా ఉండరు సమయానికి రారు

**మండల వ్యాప్తంగా టీచర్లది ఇదే తంతు**



**జూలూరుపాడు, డిసెంబర్, 12: (ప్రజా జ్యోతి )** జూలూరుపాడు మండలంలోని మొద్దులగూడెంలోని ప్రాథమిక పాఠశాల, ఉపాధ్యాయులు విధుల వలసత్వ నిర్వహిస్తున్నారు సమయానికి పాఠశాలకు రాకపోవడంతో పిల్లలు ఆరుబయటనే ఆడుకోవాల్సి వస్తోంది. చిన్నపిల్లలకు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి ఉదయం 10 గంటల తర్వాతనేపాఠశాలకు ఉపాధ్యాయులు దర్జాగా వస్తుంటారు స్థానికంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు ఇతర ప్రదేశాల నుంచి వస్తుండడంతో సమయానికి పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వ కొలువును నిర్వహిస్తూఈ గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా తమ విధులు సరిగా నిర్వహించకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, ఏ ఒక్కరూ చదువుపై శ్రద్ధ చూపడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్న ఈ రోజుల్లో ఉద్యోగాలు ఉండి కూడా విధుల్లో అలసత్వం ఏమిటని విమర్శలు వినిపిస్తున్నాయి.

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్**

**ములకలపల్లి, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఈ 17 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం జీవో నెంబర్ 51 ని తీసుకొచ్చి గ్రామపంచాయతీ కార్మికులతో చేయలేని పనులు చేస్తూ కార్మికులు పిట్టల రాలిపోతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో కార్మికులు పాలకులకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. జీఓ నెంబర్ 51 రద్దు చేసి, మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించని ఎడల భవిష్యత్ కార్యక్రమం రూపొందించి ఉద్యమ, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిఐటియు అనుబంధ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చిక్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గంటా శ్రీనివాసరావు, కోశాధికారి గా వర్మా రుక్మదరావు, ఉపాధ్యక్షులుగా గుగులోతు శంకర్, దారవత్ వెంకన్న, శనగాని వెంకన్న, సహాయ కార్యదర్శులుగా వగ్గేల దారయ్య, పొక్కిలి నరేష్, వెలకం రాఘవులులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిఐటియు కార్యదర్శి వర్గ సభ్యులు దొడ్డ రవి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు చిక్కుల శ్రీను, సాయి రత్న వర్మ రుక్మధరావు, ధారయ్య, శంకర్, శంకర్, వెలకం రాఘవులు, వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

**కొత్తగూడెం (సింగరేణి), డిసెంబర్ 12, (ప్రజా జ్యోతి):** కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలకు గ్రంథాలయాల నిమిత్తం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీనివాస్ పలు పుస్తకాలను వితరణ చేశారు. విద్యార్థులకు చదువుకోవడానికి అనువైన విధంగా వివిధ కథల పుస్తకాలు, పంచతంత్ర బొమ్మల రామాయణం , సంపూర్ణ రామాయణం, భగవద్గీత, వివిధ ప్రముఖుల ఆత్మకథలు, ఒలంపియాడ్ పుస్తకాలు తోపాటు సబ్జెక్ట్ టీచర్లకు ఉపయుక్తమైన రిఫరెన్స్ పుస్తకాలను బహుకరించారు. దీనితోపాటు పాఠశాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ఉపయోగకరమైన రిఫ్రిజిరేటర్ ను అందించారు. సొసైటీ సెక్రటరీ శ్రీనివాస్ అందించిన సహాయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి సుజాత, పూల్ సింగ్, పాఠశాల గ్రంథాలయ నిర్వాహకురాలు సీర ప్రసన్న, ఉపాధ్యాయులు స్వర్ణకుమారి, లక్ష్మీ నాగ ప్రసన్న బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.



# కళ ఎవరి సొత్తు కాదు

**- ఢీ 2 సెలబ్రిటీ జాను లిరికి ఘన సన్మానం**

**- ఇల్లందులో భారీ రోడ్డు షో**





**ఇల్లెందు, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** కళ అనేది ఎవరి సొత్తు కాదని, కష్టపడితే అది నెరవేరడం సులభమని శివశక్తి దండు సారయ్య (సారిక) అన్నారు. గురువారం ఈటీవీ ఢీ సెలబ్రిటీ 2 డాన్స్ షో విజేతగా నిలిచిన జాను లిరికి శివశక్తి దండు సారయ్య (సారిక) ఆధ్వర్యంలో 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ముందుగా ఇల్లెందుకు విచ్చేసిన జానులిరికి ఘన స్వాగతం పలికి భారీ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా శివశక్తి దండు సారయ్య (సారిక) మాట్లాడుతూ ఈటీవీ ఢీ సెలబ్రిటీ 2 డాన్స్ షో విజేతగా నిలిచిన జాను లిరి ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిందని, తనకు ఇద్దరు చెల్లెళ్ళు అని, జాను రిలీతో ముగ్గురు చెల్లెళ్ళు అన్నారు. జాను రిలీ. చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడం సంతోషకరమన్నారు. కళను, కళాకారులను ప్రోత్సహించడం జరుగుతుందని, కళాకారులకు ఎవరికీ ఎలాంటి అవసరం వచ్చిన వారికి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. అనంతరం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ 2025లో జరిగే దసరా ఉత్సవాలలో జాను రిలీతో ఢీ షో ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఇల్లందు ప్రాంతం కళాకారులను ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ ప్రాంతానికి వచ్చిన కళాకారులు ఉన్నత స్థాయిలో నిలుస్తారని పేర్కొన్నారు. వచ్చే దసరా ఉత్సవాలను ఫారెస్ట్ గ్రౌండ్ లోనే నిర్వహిస్తానన్నారు. అనంతరం శివశక్తి దండు సారయ్య (సారిక), మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ లు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ వార రవి, డాన్స్ మాస్టర్లు కడారి వెంకటేష్, శ్రీకాంత్, జాను లిరి తల్లిదండ్రులు, ఆర్ అండ్ ఆర్ కాలనీ, ఇల్లందు ప్రజలు పాల్గొన్నారు.

## చత్తీస్గడ్ లో " మరణ మృదంగం"

**వరుస ఎన్కౌంటర్లతో దద్దరిల్లుతున్న దండకారణ్యం**

**అమిత్ షా అనుకున్న దిశగా అడుగు లేస్తున్న పోలీసు బలగాలు**

**చర్ల,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**

2026లోగా దేశంలోని మావోయిస్టులను అంతం చేస్తాం అంటూ చెప్పిన కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా మాటలకు అనుగుణంగా కేంద్రంలోని పోలీసు బలగాలు అడుగులేస్తున్నాయి. 2024వ సంవత్సరం ఆరంభం నుండి అనేక వరుస ఎన్కౌంటర్లో దాదాపు 237 మంది మావోయిస్టులను హతమార్చి న కేంద్ర రాష్ట్రపోలీసు బలగాలు నేటి వరకు మరణ మృదంగం మోగిస్తూనే ఉన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాఅబూజ్ మద్ అడవుల్లో గురువారం నాడు తెల్లవారుజామున మూడు గంటల నుండి బస్టర్ పరిధిలోని నాలుగు ప్రాంతాల భద్రతా బలగాలు నారాయణపూర్,దంతవాడ, జగదల్పూర్,కొండగావు కు చెందిన బలగాలు కూంబింగ్ కు వెల్లగా సమీప అటవి ప్రాంతంలో దాదాపు 30,40 మంది మావోయిస్టులు ఉన్నారని పక్కా సమాచారంతో పోలీస్ బలగాలు కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ ఎన్కౌంటర్లో దాదాపు 12 మంది మావోయిస్టులు మృతి చెందారని ఈ కూంబింగ్ లో డిఆర్ జి, ఎస్ టి ఎఫ్, సి ఆర్ పి ఎఫ్, బృందాలు పాల్గొన్నట్లు భస్థర్ ఐజి సుందర్ రాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పాల్వంచ రూరల్ సాక్షి విలేకర గగనం శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న - కొత్వాల

**పాల్వంచ,డిసెంబర్12(ప్రజా జ్యోతి):** పాల్వంచ మున్సిపాలిటీ జర్నలిస్ట్ కాలనీ కి చెందిన రూరల్ సాక్షి విలేకరి గగనం శ్రీనివాస్ కుమార్తె శ్వేతా వివాహం శివ కార్తీక్ తో జరిగింది,గురువారం పాల్వంచ మండలం పరిధి లోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎట్క. వెంకటేశ్వర్లు,మాలోత్ కోటి,ధర్మసోత్ ఉపేందర్, అజ్మీరా జగదీష్,లాలు,పలువురు పత్రిక విలేకర్లు,తదితరులు పాల్గొన్నారు.